ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 24.07.2024 సమయం: 18:10 గంటలు

ముఖ్యాంశాలు

1. 2024-25 కేంద్రం ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రం పట్ల చూపించిన వివక్షకు నిరసన తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ఏకగ్రీవంగా ఈరోజు తీర్మానాన్ని ఆమోదించింది.
2. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో కేంద్ర బడ్జెట్ కు నిరసనగా తీర్మానం ప్రవేశపెట్టడాన్ని భారతీయ జనతా పార్టీ విమర్శించింది.
3. కేంద్ర బడ్జెట్ లో కొన్ని రాష్ట్రాల పట్ల వివక్ష చూపారన్న ఆరోపణను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోసిపుచ్చారు.
4. ప్రభుత్వం త్వరలోనే కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులను ఆహ్వానించాలని యోచిస్తోందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

**Early- Lead CM**: 2024-25 కేంద్రం ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రం పట్ల చూపించిన వివక్షకు నిరసన తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. తీర్మానంపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ... తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు, ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం 2014లో ఇచ్చిన హామీలన్నీ కేంద్రం అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి కేంద్ర ప్రభుత్వం వివక్ష ధోరణి కొనసాగిస్తోందని పేర్కొన్నారు. పార్లమెంట్ సాక్షిగా చేసిన విభజన చట్టంలో పేర్కొన్న హామీలను అమలు చేయకపోవడం వల్ల తెలంగాణ ప్రగతిపై తీవ్ర ప్రభావం చూపిందని అన్నారు. కేంద్రం రాష్ట్రానికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27వ తేదీన జరగబోయే నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణలో గత డిసెంబర్ లో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత పలుమార్లు ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు – ప్రధానమంత్రిని, కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం కోసం అభ్యర్థనలు అందజేశారని గుర్తు చేశారు. వీటిని

పట్టించుకోకుండా కేంద్రం చూపించిన వివక్ష పట్ల ఈ సభ తీవ్ర అసంతృప్తిని, నిరసనను తెలియజేస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరిగేటట్టు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర శాసనసభ తీర్మానాన్ని చేసింది. **(MSL)**

**BJP :** కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో కేంద్ర బడ్జెట్ కు నిరసనగా తీర్మానం ప్రవేశపెట్టడాన్ని భారతీయ జనతా పార్టీ విమర్శించింది. సమాఖ్య వ్యవస్థలో బడ్జెట్ అంశంపై కేంద్రానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయడం సరైన విధానం కాదని ఆ పార్టీ శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం చేసిన నిధుల దుర్వినియోగం కారణంగా రాష్ట్రానికి నిధులు కేటాయింపు జరగలేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సరైన ప్రతిపాదనలు పంపించలేదని ఆయన ఆరోపించారు. **(MSL)**

**PAR-BUDGET :** కేంద్ర బడ్జెట్ లో కొన్ని రాష్ట్రాల పట్ల వివక్ష చూపారన్న ఆరోపణను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోసిపుచ్చారు. ఈ ఉదయం రాజ్యసభ జీరో అవర్ లో ప్రతిపక్ష సభ్యుల ఆరోపణలకు స్పందిస్తూ... కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రతిపక్షం వారు పాలించే రాష్ట్రాలకు బడ్జెట్ లో ఎటువంటి కేటాయింపులు జరపలేదని, ప్రజలను తప్పు దోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని ఆమె అన్నారు. ప్రతి బడ్జెట్ లో ప్రతి రాష్ట్రం పేరు ప్రత్యేకంగా పేర్కొనడం సాధ్యం కాదని, కొన్ని రాష్ట్రాల పేర్లు బడ్జెట్ లో చెప్పనంత మాత్రాన కేంద్ర ప్రభుత్వ పథకాల ఫలాలు ఆ రాష్ట్రాలకు అందడం లేదని భావించరాదని అన్నారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కు నిన్న సమర్పించిన కేంద్ర బడ్జెట్ కు మధ్య కాలంలో కేంద్ర కేబినెట్ మహారాష్ట్రలో, పశ్చిమ బెంగాల్ లో అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలియజేసిందని ఆమె చెప్పారు. ఈ ఉదయం సభ సమావేశమైనప్పుడు రాజ్యసభ్యలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే.. కేంద్ర బడ్జెట్ ప్రభుత్వాన్ని కాపాడే యత్నంగా వుందని ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా ప్రతిపక్షం నిరసన చేపడుతుందని అన్నారు. మంత్రి సమాధానం తరువాత రాజ్యసభ నుండి ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. అంతకుముందు ప్రతిపక్ష సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాలను తిరస్కరిస్తూ – సభలో ప్రతిపక్షాలు ప్రతిరోజు నిరసనలు తెలపడం ఆనవాయితీగా మారిందని, దీనిపై వారి నేతలు పునరాలోచించాలని రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్కర్ అన్నారు. **(NSD)**

**CM ASSEMBLY :** రాష్ట్రంలోని అన్ని గిరిజన తండాల నుంచి మండల కేంద్రాలకు ప్రభుత్వం బిటి రోడ్లు నిర్మిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు శాసనసభకు తెలిపారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల

సమయంలో ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వం గిరిజన తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చింది కానీ, వాటికి అవసరమైన రోడ్లు, విద్యుత్, మంచి నీటి లాంటి మౌలిక సదుపాయాలు కల్పించలేదని ఆయన అన్నారు. తండాల నుంచి మండల కేంద్రాలకు బిటి రోడ్లతో పాటు, మంచినీటి సదుపాయం కూడా కల్పిస్తుందని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు బిటి రోడ్లు నిర్మించడమే కాకుండా, జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానికి నాలుగు వరసల రహదారులు నిర్మిస్తుందని తెలిపారు. **(MSL)**

**UTTAM :** ప్రభుత్వం త్వరలోనే కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులను ఆహ్వానించాలని యోచిస్తోందని రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శాసనసభలో మొదటిరోజైన ఈరోజు ఆయన ఈ విషయాన్ని తెలియజేశారు. ఆరోగ్యశ్రీ కార్డుల కోసం, రేషన్ కార్డుల కోసం - రెండింటికి వేర్వేరు దరఖాస్తులు తీసుకుంటామని, అలాగే ఇకపై ఆ రెండు కార్డులను విడిగా జారీ చేస్తామని తెలిపారు. మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ... దారిద్ర రేఖకు దిగువున వున్న కుటుంబాలకు మాత్రమే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. ఆరోగ్యశ్రీ కార్డులు జారీకి సంబంధించి అర్హతా నిబంధనల రూపకల్పన ఇంకా మంత్రి మండలి ఉప సంఘం పరిశీలనలోనే వుందని అన్నారు. రాబోయే రెండు వారాల్లో కొత్త రేషన్ కార్డులకు సంబంధించి విధి విధానాల రూపకల్పన జరుగుతుందని అన్నారు. **(PTC)**

**SEETHAKKA :** పదేళ్ల తరువాత శాసనసభలో ప్రజాస్వామ్యాన్ని చూస్తున్నామని రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా సంక్షేమ శాఖ మంత్రి అనసూయ అలియాస్ సీతక్క అన్నారు. ఈరోజు అసెంబ్లీ లాబీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో సభలో నిరసన తెలిపే సభ్యులను సస్పెండ్ చేసేవారని అన్నారు. గత పదేళ్లుగా నిరుద్యోగులను నిర్లక్ష్యం చేసిన అదే బి.ఆర్.ఎస్ నేతలు వారి సమస్యలపై నిరసన చేయడం చోద్యంగా వుందన్నారు. గత ప్రభుత్వం శాసనసభలో పోడియం వద్ద నిరసన తెలిపినందుకు, నినాదాలు ప్రదర్శించినందుకు సభ్యులను సస్పెండ్ చేసేదని ఆమె గుర్తు చేసుకున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటి చర్యలు తీసుకోబోదని తెలిపారు. గతంలో నిరసనలను అణగదొక్కిన బి.ఆర్.ఎస్, ఇప్పుడు నిరసనలు చేపట్టడం ఆశ్చర్యం కలిగిస్తోందని అన్నారు. **(DESK)**

**CM REVANTH REDDY :** ఈనెల 28న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లాకల్వకుర్తిలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా కొట్ర గ్రామచౌరస్తాలో మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి విగ్రహాన్ని

ఆవిష్కరిస్తారు. ఈ సందర్భంగా బహిరంగ సభతో పాటు పలు కార్యక్రమాల్లో సీఎం పాల్గొంటారు. ముఖ్యమంత్రి సందర్భంగా ఏర్పాట్లను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి , జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పరిశీలించారు.**(PTC)**

**PRAJAPALAN SEVA KENDRAM:** నాగర్‌కర్నూల్ కలేక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా పాలన సమస్యలపై వచ్చే ప్రజలకు సౌకర్యార్థంగా ఉండేలా జిల్లా కేంద్రంలో ప్రజా పాలన కేంద్రాన్ని ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్ , సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేకపోతున్న అర్హులైన దరఖాస్తుదారులు , ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటుపాట్లు ఉంటే సరిచేయించుకోవచ్చని సూచించారు.
**(PTC)**

**FEE REIMBURSEMENT :** తెలంగాణలో ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడికి PDSU విద్యార్థి సంఘం పిలుపునిచ్చింది. విద్యార్థుల సమస్యల పట్ల ప్రభుతం దృష్టి పెట్టాలని.. అసెంబ్లీ ఎదుట ధర్నాకు దిగారు. బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని, యూనివర్సిటీలలో రెగ్యులర్ వీసీల ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు PDSU నాయకులను పోలీసులు అడ్డుకొని ఎక్కడిక్కడ అరెస్టు చేశారు. **(PTC)**

**RUNAMAFI :** రుణమాఫీ పొందిన రైతులకు , కొత్తగా రుణాలు ఇవ్వాలనిసంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. నిన్న మండల కేంద్రమైన కల్హేరులోని భారతీయ స్టేట్ బ్యాంక్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. **(PTC)**

**CM ASSEMBLY:** Chief Minister Revanth Reddy informed the assembly today that the State government will lay BT roads from all Thandas to Mandal headquarters. Replying to a question raised by members of the House during question hour, Revanth Reddy said that the previous government converted all Thandas into Gram Panchayats but did not provide the necessary infrastructure like roads, electricity, and drinking water facilities. Chief Minister assured that the State government will lay BT roads from Thandas to Mandal headquarters and will also provide electricity and drinking water facilities to them. He also mentioned that the government will lay BT roads from Mandal headquarters to the district headquarters and construct four-lane roads from the district headquarters to the State capital. MSL 11

**SEETHAKKA:** State Panchayat Raj and Women Minister Anasuya alias Seethakka said democracy is finally visible in Assembly after 10 years. Speaking to media at Assembly lobby today, Seethakka said during the BRS regime, members who protested in House use to be suspended. She remarked that it is ironic that BRS leaders, who neglected the unemployed for ten years, are now protesting on the issue. Minister reminded that under the previous government, members were suspended for gathering at Assembly podium and displaying